www.suryaa.com
# సూర్య
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
మంగళవారం 18, జూన్ 2024 పేజీలు - 8



## తిరుమల శ్రీవారి సేవలో మంత్రి ఉత్తమ్ దంపతులు

కోదాడ, మేజర్ న్యూస్ : మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి దంపతులు కటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే పద్మావతి జన్మదిన వేడుకలను కుటుంబ సభ్యులతో కలిసి పుణ్యక్షేత్రంలో జరుపుకున్నారు. పూజల్లో పాల్గొన్నారు.

## త్యాగాలకు ప్రతీక బక్రీద్

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

*నల్గొండ జిల్లా బ్యూరో*



సోమవారం నాడు నల్గొండ జిల్లా కేంద్రంలోని మునుగోడు రోడ్డులో ఉన్న ఈద్గాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొని రాష్ట్ర ప్రజలకు, నల్గొండ జిల్లా ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ అంటేనే త్యాగలకు ప్రతీక అనిన అన్నారు. నల్గొండ పట్టణంలో గత 30 సంవత్సరాలుగా హిందూ, ముస్లీం అనే తేడా లేకుండా అందరూ అన్నదమ్ములలాగా కలిసి మెలిసి ఉంటున్నారని అన్నారు. తాము పేద ముస్లింలకు ఇండ్లు కట్టిస్తామని, ముస్లిం జనాభా పెరుగుతున్న దృష్ట్యా ఈద్గాను అభివృద్ధి చేస్తామన్నారు. ముస్లింలకు విద్యా, ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పిస్తామని, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలలో చదువుకున్న ముస్లిం యువతీ, యువకులకు అవకాశాలు కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో అందరూ బాగుండాలని అల్లాను ప్రార్ధిస్తున్నానన్నారు. అనంతరం మంత్రి నల్గొండ పట్టణంలోని 22వ వార్డు కౌన్సిలర్ మసద్ నివాసానికి వెళ్లి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి వెంట ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఉన్నారు. మంత్రితో పాటు జిల్లా ఎస్పీ చందనా దీప్తి, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఏఎస్పీ రాములు నాయక్, నల్గొండ ఆర్డీ రవి, నల్గొండ ఎమ్మార్వో శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్‌లు ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు.

## ఉదయ సముద్రాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

### రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



*నల్గొండ జిల్లా బ్యూరో*

పానగల్ ఫ్లై ఓవర్ సర్వీస్ రహదారిలో 5 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అధికారులు, కాంట్రాక్టర్‌లకు పలు సూచనలు చేశారు. మ్యాన్ హోల్స్ వద్ద క్యూరింగ్ బాగా చేయాలి, పట్టణానికి డ్రైనేజీ సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం ఉండేలా పనులు చేయాలి, గత ప్రభుత్వంలో డ్రైనేజీ లైన్ తీయకుండా హడావుడిగా పనులు పూర్తి చేశారు. ఈ డ్రైనేజీ పనులు చేయక పోవడం వల్ల పానగల్ ఫ్లైఓవర్ వద్ద ఇబ్బందులు తలెత్తాయి. దీంతో 5.5 కోట్లు మంజూరు చేయించి భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తిచేయిస్తున్నామన్నారు. ఉదయ సముద్రాన్ని టూరిజం స్పాట్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. చందనపల్లి వద్ద ఉన్న డంపింగ్ యార్డులో ట్రీట్మెంట్ ప్లాంటు ఏర్పాటు చేయబోతున్నామన్నారు. నల్గొండ అవుటర్ రింగ్ రోడ్ కింద భూములు, ఇండ్ల స్థలాలు కోల్పోయే వారికి మార్కెట్ రేట్ ప్రకారం పరిహారం అందించడమే కాకుండా ప్రత్యామ్నాయంగా ఇళ్ల స్థలాలను కేటాయిస్తాం. పట్టణంలో ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు చేయడంతోపాటు ప్రమాదాలకు కారణమయ్యే చెట్లను తొలగిస్తున్నామన్నారు. మంత్రితోపాటు పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, కౌన్సిలర్లు తదితరులున్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ మల్లన్నకు సన్మాన సభ

### టిపిఆర్‌టియు




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా కేంద్రంలోని రత్నా ఫంక్షన్ హాల్‌లో పిఆర్‌టియు తెలంగాణ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షంలో స్థానిక పట్టబధ్రుల ఎమ్మెల్సీగా ఎన్నికైన తీన్మార్ మల్లన్నని పిఆర్‌టియు తెలగాణ అధ్యక్షులు గార్లపాటి ఉమాకర్ రెడ్డి అధ్యక్షతన ఆత్మీయ సన్మాన అభినందన సభా కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ అతిథిగా సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్‌రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి హాజరై తీన్మార్ మల్లన్న వ్యక్తిత్వన్ని ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధతను, అతని ప్రశ్నించే తత్వాన్ని కొన్ని ఆడి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ నా గెలుపుకు ఎల్లవేళలా సహకరించి, మద్దతు తెలిపి ప్రచారం చేసినందుకు పిఆర్‌టియు తెలంగాణ సంఘానికి ఎల్లప్పుడూ తమ మద్దతు ఉంటుందని, ఉపాధ్యాయ సమస్యలనుల పరిష్కారంలో తనవంతు బాధ్యత నిర్వహిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్వతి సత్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతారెడ్డి, గౌరవాధ్యక్షులు చంద్రశేఖర రావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కందిమళ్ళ క్రిష్ణారెడ్డి, అధ్యక్షులు బాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొడదల శంకర్, 33 జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అభిమాన అధికారికి ఆత్మీయ వీడ్కోలు

వివరాలు 8లో

## యాదాద్రి ఆలయంలో లక్ష పుష్పార్చన పూజలు

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ఏకాదశి పర్వదినాన్నిపురస్కరించుకుని సోమవారం యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ ఆలయంలో స్వామి అమ్మవారులకు ఘనంగా లక్ష పుష్పార్చన పూజలు ఆలయ అర్చకులు.సుమారు గంట పాటు,ప్రధాన ఆలయ ముఖమండపంలో లక్ష పుష్పార్చన పూజలు, పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం చేపట్టారు. ఆలయ అర్చకులు, వేద పండితుల వేద మంత్రోచ్ఛారణ చేత,సన్నాయి మేళం నడుమ ఆలయ సంప్రదాయం ప్రకారం ఈ ఉత్సవం శాస్త్రోక్తంగా జరిగింది.లక్ష పుష్పార్చన పూజల్లో పాల్గొన్న భక్తులకు, విశిష్టతను తెలియజేశారు. వరుస సెలవులు రావటంతో భక్తులు అధిక సంఖ్యలో కుటుంబ సభ్యులతో కలసి యాదాద్రికి తరలివచ్చారు.భక్తులు అధిక సంఖ్యలో రావటంతో ఆలయ పరిసరాలలో సందడి నెలకొంది.ఆలయంలో వివిధ ఆర్జితపూజల్లో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారు.వరస సెలవుల నేపథ్యంలో పురస్కరించుకొని,భక్తుల రద్దీ పెరగడంతో, ధర్మ దర్శనం మూడు గంటలు, ప్రత్యేక ప్రవేశ దర్శనం రెండు గంటలు సమయం పడుతోంది.



# ఎమ్మెల్యే పద్మావతి జన్మదిన వేడుకలు





కోదాడ, మేజర్‌న్యూస్ : బులియన్ మర్చంట్స్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పద్మావతి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు సందరి వెంకటేశ్వర్లు, ఉప్పల శ్రీనివాస్, కోట మధు, బుడిగం నరేష్, బుడిగం రాజేష్, నలమాద సాయి, బరపటి వెంకటేశ్వర్లు, ఏ వెంకట్, బాలిరెడ్డి, నాగిరెడ్డి, నరేష్, షరీఫ్, రాజేష్, సైదులు, నాగుల్ మీరా పాల్గొన్నారు.

**కోదాడ టౌన్ :** కాంగ్రెస్ పార్టీ నాయకురాలు నెమ్మాది దేవమణి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే



పద్మావతి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వాసుపత్రిలో రోగులకు, పారిశుధ్య కార్మికులకు పండ్లు, బ్రెడ్డు పంచి పెట్టారు. మునిసిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, ఎర్నేని బాబు, నాయకులు పాల్గొన్నారు.

**కోదాడ టౌన్ :** మునిసిపల్ ఆఫీస్‌లో ఎమ్మెల్యే పద్మావతి జన్మదిన వేడుకలు ఘనంగా



నిర్వహించారు. మునిసిపల్ చైర్ ఉమెన్ సామినేని ప్రమీల కేక్ కట్ చేసి పంచిపెట్టారు. వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం నాయకుడు షేక్ రఫీ ఆధ్వర్యంలో



ఎమ్మెల్యే పద్మావతి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కొమ్ముజడ రామారావు, ఆర్‌ఎంపీ రఫీ, అబ్దుల్, కాంతారావు పాల్గొన్నారు.

**గుడిబండలో :** గుడిబండలో ఎమ్మెల్యే పద్మావతి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కోదాడ పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, తూమాటి వరప్రసాద్ రెడ్డి, నరసింహారెడ్డి, తూమాటి నాగిరెడ్డి, ఇర్ల నరోత్తమ్ రెడ్డి, మహ్మద్ హసన్ అలీ, కె సైదులు, కె నాగరాజు, జి వీరారెడ్డి, రఫీ, వి గురునాథం పాల్గొన్నారు.




**బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో :** నయా నగర్ బాప్టిస్ట్ చర్చి పాస్టర్ రెవరెండ్ ఏసయ్య,




క్రిస్టియన్ కో ఆప్షన్ సభురాలు వి జానకి ఏసయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పద్మావతి జన్మదిన వేడుకలు నిర్వహించారు. సీహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి పంచిపెట్టారు. గుండెపంగు రమేష్, పంది తిరుపతయ్య, జి ఆర్ అబ్రహం, కె రాంబాబు, సురేష్, టి సైదులు పాల్గొన్నారు.

**పిల్లుట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో :** కాంగ్రెస్ పార్టీ నాయకుడు పిల్లుట్ల శ్రీనివాస్



ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పద్మావతి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంచిపెట్టారు. షేక్ బాగ్దాద్, గందం జాని, పాలడుగు సంజీవ్, యరసాని కృష్ణ, రఫీ, రామరాజు యాదవ్ పాల్గొన్నారు.

**కోదాడ రూరల్ :** మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పద్మావతి జన్మదిన



వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంచిపెట్టారు. జడ్పీటీసీ కృష్ణ కుమారి, తూమాటి వరప్రసాద్ రెడ్డి, సీతారాంరెడ్డి, రేపూరి వెంకటాచారి, అమరనాయిని వెంకటేశ్వరరావు, తొండపు సతీష్, నంబూరి సూర్యం, విజయభాస్కర్, వేనేపల్లి నరసింహారావు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ ః తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సబ్బండ వర్గాలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుకు సిద్ధం కావాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కందాల ప్రమీల డిమాండ్ చేశారు. సోమవారం మండల కమిటీ సభ్యుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచడంలో వేగం పెంచాలని అన్నారు. ఇప్పటికే రైతులకు వానాకాలం సీజన్ ప్రారంభం అయింది. రైతులు పెట్టుబడికి డబ్బులు లేక ప్రైవేట్ ఫైనాన్స్ అశ్రయించి అధిక వడ్డీకి డబ్బులు తెచ్చుకొని నష్టపోతున్నారు. ప్రభుత్వం వెంటనే రైతులకు రైతు బంధుతో పాటుగా పండించిన పంటకు బోనస్ 2 లక్షల రుణాలు మాఫీ చేయాలని కొత్త రుణాలను వెంటనే ఇవ్వాలని అన్నారు. మహిళలకు 2500 రూపాయలు ఇచ్చిన మాట ప్రకారం మిగిలిన హామీలను వెంటనే అమలు చేస్తూ ప్రజాపాలన సజావుగా కొనసాగింఆచలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి చెలకాని మల్లయ్య సీనియర్ నాయకులు కల్లూరి లింగయ్య డెంకెల లింగయ్య బుచ్చి రాములు సైదులు శ్రీను జగన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పోరాటాలే ఎజెండాగా ముందుకెళ్తాం

## సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీలో చేరికలు

## గుమ్మడి నర్సయ్య, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే



నేరేడుచర్ల మేజర్ న్యూస్ః దేశంలో, రాష్ట్రంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ప్రజా పోరాటాల ఎజెండాగా ముందెకెళ్లి ప్రజా సమస్యలను పరిష్కరించేంతవరకు పోరాడుతుందని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి. వెంకటేశ్వరరావు అన్నారు. నేరేడుచర్ల పట్టణంలోని ఉత్తమ్ పద్మావతి నగర్లో మాస్‌లైన్ పార్టీలో చేరికల సందర్భంగాజనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ జి. వెంకటేశ్వర రావు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయలు మాట్లాడుతూ దేశంలో మీడీ ప్రభుత్వం మతోన్మాదాన్ని పెంచిపోషిస్తూ బ్రాహ్మనిజాన్ని ఈ సమాజానికి పరిచయం చేస్తే సమాజంలో పేద వర్గాలకు బతుకు లేకుండా ఉన్నత వర్గాలు జీవించేలా చేస్తుందని అన్నారు. కాబట్టి ప్రజలు సమసమాజం, కులమతాలు లేని సమాజం కావాలంటే విప్లవ పోరాటాలే శరణ్యమని అన్నారు. ఆ విప్లవ పోరాటాలలో, ప్రజా పోరాటాలలో దేశ, రాష్ట్ర వ్యాప్తంగా మన జిల్లా వ్యాప్తంగా మాస్ లైన్ పార్టీ ముందంజలో ఉన్నదని అన్నారు. మాస్ లైన్ పార్టీలో పోరాట స్ఫూర్తిని చూసి నేరేడుచర్ల ఉత్తబ్ పద్మావతినగర్‌లో జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివశంకర్, హుజూర్‌నగర్ డివిజన్ కన్వీనర్ వాసపల్లయ్య, సమక్షంలో సిపిఐ పార్టీకి చెందిన అంబటి భిక్షంతో పాటు వివిధ పార్టీలకు చెందిన వనపట్ల కొమరయ్య, అలియాస్ శంకర్, ఒగ్గు లక్ష్మి, రెడ్డిపల్లి వినయ్, తదితరులు మాస్‌లైన్ పార్టీలో చేరారు. వీరికి ఇల్లందు మాజీ సభ్యులు గుమ్మడి నర్సయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి. వెంకటేశ్వర్‌రావు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యూ జిల్లా కార్యద ర్శి కొత్తపల్లి రేణుక, ఎర్ర అఖిల్, సయ్యద్ హుస్సేన్ వాసా కరుణాకర్, లక్ష్మి శ్యామల, సత్తమ్మా, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో

# తీన్మార్ మల్లన్నకు సన్మానం

నల్గొండ అర్బన్, మేజర్‌న్యూస్ ః నల్గొండ-ఖమ్మం-వరంగల్ ఎమ్మెల్సీగా విజయం సాధించిన తీన్మార్ మల్లన్నను మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి పంజాల శివశంకర్ లాంటి ఎంతోమంది మున్నూరు కాపులో ఎన్నో రకాల సేవలు అందించారని, శివశంకర్ లాంటి వ్యక్తికి ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రి పదవి వచ్చినట్టే వచ్చి చేజారిందని, కొందరు కట్టప్ప పాత్రను పోషించడం వల్లే ఆలా జరిగిందన్నారు. బీసీ నాయకత్వాలను నయానో భయానో లొంగదీసుకునే పెద్ద నాయకత్వాలు ఉన్నాయని, అలాంటి వారిని లొంగదీసుకునే వ్యక్తిని తప్ప తాను లొంగిపోయే వ్యక్తిని కాదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షుడు వాసుదేవుల వెంకట నరసయ్య, నల్గొండ పట్టణ అధ్యక్షుడు జువ్వాజి ఇంద్రయ్య, శ్యామల కేశవులు, రాష్ట్ర కార్యదర్శి కుంభం నర సింహ, పట్టణ యువజన సంఘం అధ్యక్షుడు అనిల్ కుమార్, వైద్యుల సత్యనారాయణ, ఓలీ సమీర్, కుమార్, బోయిన చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



# పలు కుల సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్సీకి సన్మానం



నల్గొండ అర్బన్ మేజర్ న్యూస్: మహాత్మాజ్యోతిరావు పూలే బీసీ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం అనంతరం మొదటిసారిగా నల్గొండ పట్టణానికి విచ్చేసిన తీన్మార్ మల్లన్న బీసీ సంఘం అధ్యక్షులు చక్రహరి రామరాజు ఆధ్వర్యంలో వివిధ యాదవ, గౌడ్, పద్మశాలి, నాయిబ్రాహ్మణ, మున్నూరు కాపు, శాతవాహన, కుమ్మరి, బట్రాజు, వివిధ కుల సంఘాలు తీన్మార్ మల్లన్నను ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వర్కింగ్ ప్రెసిడెంట్ కాసోజు విశ్వనాథం, బాషయ్య, ప్రధాన కార్యదర్శి నీలపట్ల సత్యనారాయణ, కోశాధికారి మల్ల కే వేణుగోపాల్, సోమయ్య, కాశయ్య గౌడ్, తరాల పరమేష్, యాదవ్, చిక్కుల రాములు శంకర్ ముదిరాజ్ వాసుదేవల వెంకట నరసయ్య, మున్నూరు కాపు సంఘం అక్కనపల్లి లక్ష్మయ్య ఉద్యోగ సంఘం బండిమీద అంజయ్య, సమాచారహక్కు చట్ట జిల్లా జలసాధన సమితి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రాంతానికి ఉద్వేగ నిలయం మోత్కూరు

## తెలంగాణ సాహిత్య అకాడమి తొలి అధ్యక్షుడు డాక్టర్ నందిని సిద్దారెడ్డి





మోత్కూర్ మేజర్ న్యూస్: తెలంగాణ ప్రాంతానికి ఉద్వేగ నిలయం మోత్కూరు అని తెలంగాణ సాహిత్య అకాడమి తొలి అధ్యక్షుడు డాక్టర్ నందిని సిద్దారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక వైజె ఫంక్షన్ హాల్‌లో మోత్కూరు ప్రజాభారతి సాహిత్య, సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ పూర్వ ప్రధాన కార్యదర్శి కవయిత్రి మర్రి జయ శ్రీ రచించిన మమతల పందిరి ఆవిష్కరణ, అంకితోత్సవం ప్రజా భారతీ అధ్యక్షుడు, కవి దేవినేని అరవిందరాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిద్దారెడ్డి మాట్లాడుతూ కవులు, కళాకారులు, గాయకులు, ఉద్యమకారులకు నిలయంగా మోత్కూర్ ను చెప్పవచ్చని పేర్కొన్నారు. కవులు, కళాకారులను ప్రోత్సహించే సంస్థ ప్రజా భారతి అని చెప్పారు. మోత్కూరు తనకు పేగు బంధం, సాహిత్య బందం అని అన్నారు. మమతల పందిరి అందించిన మర్రి జయశ్రీ అభినందనీయురాలని కొనియాడారు. ఈ సందర్భంగా పోచం సుజాత కుసుమాలను కూడా ఆవిష్కరించారు. అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ డిప్యూటి కలెక్టర్ దామల రాంప్రసాద్, కులీ కుతుబ్‌షా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ మీసాల సైదులు, జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి బండారు జయశ్రీ విశ్రాంత ఉద్యోగుల సంఘం మోత్కూరు తాలుకా పూర్వ అధ్యక్షుడు మర్రిం ఆనందం, కేరళ నాభి అకాడమీ అసిస్టెంట్ ప్రొఫేసర్ గొలి రామకృష్ణ, అసిస్టెంట్ ఇంజనీర్ బండ్ల రవికుమార్, డిప్యూటీ తహసిల్దార్ మేక శివకుమార్, ఒయూ జెఎసి నాయకుడు మర్రి అనిల్ కుమార్, ప్రజాభారతి గౌరవ అధ్యక్షుడు ఎస్ ఎస్ చారి, ప్రతినిధులు , టి మనోహరా చారి, గుమ్మడి వెంకన్న, ఎం సోమయ్య, కె. మహేందర్, బి. హనుమంతు, చంద్రశేఖర్, రాజు మనోహన్, రాంప్రసాద్, కవయిత్రులు విజయలక్ష్మి, పండిట్ అరుణ, పోచం సుజాత, ప్రముఖ చిత్రకారుడు కూరెళ్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ వీరభిమాని పెదనాటి విజయలక్ష్మి దంపతులకు ఘన సన్మానం

## రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వర్‌రావు



కోదాడ, మేజర్ న్యూస్ : టీడీపీ వీరభిమాని పెదనాటి విజయలక్ష్మి, నరసింహారావు దంపతులను రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వర్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గత ఎన్నికల సమయంలో పెదనాటి విజయలక్ష్మికి తన బంధువుతో జరిగిన సంభాషణల్లో చంద్రబాబు గెలుస్తారని వాదించగా అందుకు విరుద్ధంగా జగన్ గెలవడంతో 5 సంవత్సరాల పాటు పుట్టింటికి వెళ్లకుండా ఉన్నది. మరలా తాజాగా జరిగిన ఎన్నికల్లో చంద్రబాబు గెలవడంతో పుట్టింటికి వెళ్లివస్తున్న సందర్భంగా ఘనంగా సన్మానించారు. పెదనాటి వెంకటేశ్వరరావు, కనగాల నరసింహారావు, ఉప్పగండ్ల సరోజ శ్రీనివాసరావు, సజ్జా మోహన్ రావు, ప్రభాకర్, హరినాథ్, అనురాధ, బాబురావు, ధనలక్ష్మి, కార్తీక్ పాల్గొన్నారు.

# స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆర్జిత సేవలు ప్రజలకు అందుబాటులోకి

యాదాద్రిభువనగిరి సూర్యప్రదినిధి:కేవలం మూడు నెలలోనే రెండవ తిరుపతి వెంకటేశ్వర స్వామి దేవాలయంగా విరాజిల్లుతున్న శ్రీ స్వర్ణగిరి వేంకటేశ్వర స్వామి దేవాలయం యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలో భక్తులను విశేషంగా ఆకర్షిస్తు,భక్తుల కోరిన కోరికలను తీర్చుతున్న ప్రముఖ దేవాలయంగా శ్రీ స్వర్ణగిరి వేంకటేశ్వర స్వామి దేవాలయం.నిత్యం తండోప తండలుగా ప్రజలు శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకుంటున్నారు.కేవలం తెలంగాణ రాష్ట్రం నుండే కాక దేశంలోని నలుమూలల నుండి భక్తులు వచ్చి తమ ఇష్ట దైవం అయిన శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకుంటున్నారు.రోజు రోజుకు భక్తుల రద్ది పెరుగుతుండడంతో ఆలయ కమీటి వారు శ్రీ స్వర్ణగిరీశుడికి ఆర్జిత సేవలను పూర్తి స్దాయిలో సామాన్య భక్తులకు కూడ అందుబాటులోకి తీసుకురావాలని ఆలయ ధర్మకర్త శ్రీ మానేపల్లి రామారవు తెల్పారు.ఈ సందర్బంగా జరిగిన జర్నలిస్టు సమావేశంలో పాల్గోని దేవాలయ అబివృద్ధి,భక్తులకు అందించాల్సిన సేవలను వివరించినారు.ఈ సందర్బంగా మాటలాడుతు షోడశ కళామూర్తికి చేసే షోడశోపచార సేవలలో భాగంగా ఉదయం 5 గంటల నుండి ప్రారంబం అయే సుప్రభాత సేవ మొదలుకొని ఏకాంత సేవ వరకు మొత్తం 16 ఆర్జిత సేవలను భక్తుల సౌకర్యార్థం డబ్యూడబ్యూడబ్యూ. వైటిడిటిఆఎంపిఎల్.కాం అనే ఆలయ వెబ్ సైట్‌లొ బుక్ చేసుకుని స్వామి వారికి సేవ చేయడం ద్వార ఆయన ఆనుగ్రహనికి పాత్రులు కావచ్చునని తెల్పారు.భక్తులు సుమదుర ప్రాంతాల నుండి ఎక్కడెక్కడి నుంచో విచ్చేసి ఏమాత్రం నిరాశ పడకుండ స్వామి వారిని దర్శించుకోవచ్చునని తెల్పారు.మధ్యాహ్నం 1.30 నుంచి 2.30 వరకు మాత్రమే విరామము ఉంటుందని,శని,ఆదివారంలలో అయితే ఉదయం 8 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు నిరంతరాయంగా స్వామి వారిని దర్శించుకోవచ్చునని తెల్పారు.అదేవిదంగా భక్తుల కోసం గోశాలను కూడ ఏర్పాటు చేయడం జరిగినదని తెల్పారు.అందులో ప్రస్తుతం 9 గోవులు కలవని తెల్పారు.భక్తుల సౌకర్యార్థం ఎక్కడ నుండో దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు నిత్యాన్నదానం కార్యక్రమమును కూడ ప్రారంబించినామని తెల్పారు.మొదటిలో రోజుకు రెండు వేల మందికి అందిస్తే,నేడు సుమారుగా 8 వేల మందికి అన్నప్రసాదం వితరణ చేస్తున్నామని తెల్పారు.అన్ని రకాల స్వామి వారి సేవలను ఆలయ వెబ్‌సైట్ ద్వార బుక్ చేసుకోవచ్చునని తెల్పారు.మరి ముఖ్యమంగా అన్నప్రసాదం,విదాంమ మరియు వైద్యం సేవల కోసం స్వామవారి హుండిని కూడ ఉపయోగించుకోవచ్చునని తెల్పారు. భక్తులు చెల్లించే విరాళాలు అన్నింటికి సెక్షన్ 80 జి ద్వార ఆదాయ పన్ను మినహాయింపు కూడ ఉన్నదని ఆలయ వ్యవస్దాపక ధర్మకర్తలు మానేపల్లి మురళి కృష్ణ,గోపి కృష్ణ తెల్పినారు.ఈ శ్రీ స్వర్ణగిరి దేవాలయం కేవలం 100 రోజులు మాత్రమే అయినదని ,అందుకు తాము సంతృప్తి చెందుతున్నామని,భక్తులకు కావలసిన మౌళిక వసతులను కూడ త్వరలోనే పూర్తి చేయగలమని తెల్పారు.నేటికి దేశ,విదేశాల నుండి భక్తులు సుమారుగా 46లక్షల మంది స్వామి వారి సేవలో తరించారని తెల్పారు.వృద్దులకు,దయోవృద్దులకు వీల్ చైరులను అందు బాటులో ఉంచామని తెల్పారు.ఈ దేవాలయంనకు వచ్చే డబ్బునే కేవలం ఈ దేవాలయంనకే పూర్తిగా వినియోగిస్తామని తెల్పారు.భక్తుల సౌకర్యార్ధం కాటేజ్‌లను నిర్మించడం జరుగుతుందని తెల్పారు.ప్రస్తుతం కేవలం 55 రూంలు మాత్రమే కలవని తెల్పారు.హైవే నుండి 1 కిలోమీటర్ మట్టి రోడ్డు దేవాలయం వరకు ఉన్నందున్న ,రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు నిర్మాణం చేయుటకు ముందుకు వచ్చినదని,పోలీస్ ఆదేశాల మేరకు త్వరలో దేవాలయం చుట్టు సిసి కెమరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెల్పారు.ఇప్పటికే భక్తుల కోసం పోలీస్ వారు పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేయడం జరిగినదని తెల్పారు.రానున్న రోజులలో శ్రీ స్వర్ణగిరి వేంకటేశ్వక ఆశీర్వాదంలతో మరిన్ని సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని తెల్పారు.

# రెండు బైకులు ఢీకొని యువకుడు మృతి

రాజపేట, మేజర్‌న్యూస్ : రెండు బైకులు ఢీకొన్న ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన ఆదివారం రాత్రి రఘునాథపురం శివారులో పొట్టిమర్రి వాగు వద్ద చోటు చేసుకుంది. ఎస్సై సుధాకర్ రెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళ్తే యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన కుందేళ్ల సంపత్ (27) ఆదివారం మధ్యాహ్నం 1:00 గంటలకు బైక్‌పై రాజపేట మండలంలోని పారుపల్లి గ్రామంలో అతని బాబాయి ఇంటికి వెళ్లాడు. తరువాత సంపత్ తిరిగి ఇంటికి వస్తుండగా రాత్రి 7:45 నిమిషాలకు రఘునాథనపురం శివారులోని పొట్టి మరియు వాగ్గు వద్ద సూర్య వంశీ రాజేందర్ బైకు ఎదురుగా బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సంతప్‌కు బలమైన గాయాలు అయ్యాయి. స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టరు సలహామేరకు హైదరాబద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సంపత్ రాత్రి 10:33 మృతి చెందాడు. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుధాకర్ రెడ్డి తెలిపారు.

# నడిగూడేం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ జన్మదిన వేడుకలు

నడిగూడేం,మేజర్‌న్యూస్:మండల కేంద్రం లో కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యం లో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్బంగా మండల పార్టీ అధ్యక్షులు బూతుకూరి వెంకట్ రెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి భవిష్యత్తు లో ఉన్నత పదవులు చేపట్టాలన్నారు.ఈకార్యక్రమం లో ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు,ఎంపీటీసీలు గుండు శ్రీను,శేట్టి సతీష్ పద్మా శ్రీనివాస్, మాజీ సర్పంచ్ నాగ లక్ష్మీ మల్లేష్, మండల ఉపాధ్యక్షులు దున్న శ్రీనివాస్, గులాం,కెవిఆర్,చంద్రశేఖర్ రెడ్డి లింగా రెడ్డి,కాసాని వెంకన్న,పిఏసిఎస్ ఛైర్మన్ లు రాజేష్,మాజీ ఛైర్మన్ రమేష్,సుంద్రదర్ రెడ్డి, బిక్షపతి, బాణాల నాగరాజు,కసాని జ్యోతి,కత్తి విజయ్,విజయ రామారావు ,గుండు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

మునగాల లో...మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్బంగా మండల పార్టీ అధ్యక్షులు జైపాల రెడ్డి కేక్ కట్ చేసి శుభకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమం లో కాసర్ల కోటేశ్వరావు, కాసర్ల శ్రీనివాసరావు, జానకి రెడ్డి, మట్టా రెడ్డి,వెంకట్,యం.డి రషీద్,దీపంగి శంఖర్,నల్లాపాటి శ్రీనివాసరావు, గిరి, గంధం సైదులు తదితరులు పాల్గొన్నారు.

# గడ్డు పరిస్థితి

తిప్పర్తి, మేజర్‌న్యూస్ : దేశ ఆర్థిక వ్యవస్థ మరింత గడ్డుపరిస్థితిని ఎదుర్కొంటున్నది. కార్పొరేట్లకు ఉద్దీపన వంటి ప్యాకేజీలు ప్రకటించినా ఇప్పట్లో ఎగబాకే సూచనలు కనిపించడం లేదు. రెండురోజులకత్రం వెల్లడైన అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ(ఐఎంఎఫ్) నివేదికలో భారత్ ఆర్థిక వ్యవస్థ తాము ఊహించిన దానికంటే ఎక్కువగా మందగించిందని తేల్చింది. తాజాగా భారతీయ రిజర్వు బ్యాంక్(ఆర్‌బీఐ) గవర్నర్ శక్తికాంతదాస్ కూడా ఆర్థిక సంక్షోభం ఇంతగా దిగజారుతుందని తాను అనుకోలేదని అన్నారు. అంటే సంక్షోభ తీవ్రత ఎంత ఆందోళనగా ఉందన్నది తెలుస్తోంది. ఇక ఈ పరిస్థితిని చక్కదిద్దడం తనవల్ల కాదన్న అభిప్రాయానికి దాస్ వచ్చేశారు. వాస్తవానికి వృాఎద్ధిరేటు ఐదు శాతానికి పడిపోవడం ఆశ్చర్యంగా ఉందని శక్తికాంతదాస్ నోటివెంట అలాంటి మాటలు రావడాన్ని బీజేపీ పెద్దలు ఊహించి ఉండరు.

# అర్బన్ బ్యాంక్ అభివృద్ధికి మరింత కృషి

## అర్బన్ బ్యాంకు చైర్మన్ కర్నాటి వెంకట బాలసుబ్రమణ్యం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : గతంలో అర్బన్ బ్యాంక్ అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేసిన నేపథ్యంలో మరోసారి అవకాశం ఇస్తే అర్బన్ బ్యాంకు ను పూర్తిస్థాయిలో అభివృద్ధి పరచడానికి సిద్ధంగా ఉన్నానని ప్రస్తుత చైర్మన్ కర్నాటి వెంకట బాలసుబ్రమణ్యం అన్నారు. సోమవారము పురపాలక కేంద్రంలో నిర్వహించిన అర్బన్ బ్యాంక్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మార్కండేయ స్వామి దేవాలయంలో పూజ కార్యక్రమాలు నిర్వహించి అనంతరం వెంకటరమణ కాలనీ, సాయి నగర్ కాలనీలో తన పానల్ సభ్యులతో కలిసి ఆయన ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఓటర్ని కలిసి మరొకసారి అవకాశం కల్పించాలని ఆయన ప్రతి ఒక్కరిని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పానల్ సభ్యులు గుండు కావ్య మధు, చిక్క కృష్ణ, సుధాకర్ కుడికాల బలరాం, పోవనపు శ్రీనివాస్ ఉన్నారు.

# ఇబ్రహీంపట్నం టీడీపీ నాయకులు పాదయాత్ర



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఆంద్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నికైన సందర్భంగా ఇబ్రహీంపట్నం నాయకుడు తెలుగుదేశం తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి జలమోని రవీందర్ ముదిరాజ్ ఆద్వర్యంలో ఇబ్రహీంపట్నం నుండి యాదగిరిగుట్ట వరకు సుమారు 80 కిలోమీటర్లు పాదయాత్ర చేసారు. అనంతరం ఆలయ మెట్లదారి కామన్ వద్ద కొబ్బరి కాయలు కొట్టి పాదయాత్రని ముగించారు. అనంతరం రవీందర్ మాట్లాడుతూ 20 ఏళ్లుగా తెలంగాణాలో పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా కార్యకర్తలుకి అండగా ఉంటూ ముందుకు నడిపాము ఎం అవసరం వచ్చిన వాళ్ల వెన్నంటే ఉండి పార్టీని కార్యకర్తలని కాపాడుకున్నాం ఇకనైనా మా నాయకుడు తెలంగాణలో కూడా పార్టీ బలోపేతం పై దృష్టి సారించాలని కోరుకుంటున్నాం అని కోరారు. చంద్రబాబు నాయుడు సీఎం కావడం రాష్టానికే కాకుండా దేశంలో కూడా చాలా కీలకమని వ్యాఖ్యానించారు. అదేవిధంగా నాకు అపూర్వ స్వాగతం పలికిన ఆలేరు టి టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ రేగు బాలనర్సయ్యకి మండల అధ్యక్షులకి కార్యకర్తలుకి ధన్యవాదాలు అని అన్నారు. ఆలేరు టీ టీడీపీ ఇంచార్జ రేగు బాల్ నర్సయ్య మాట్లాడుతూ అసెంబ్లీలో ఇది గౌరవ సభ కాదు కౌరవ సభ అని మళ్లీ సభకి అంటు వస్తే ముఖ్యమంత్రి అయ్యాకే వస్తానని శపథం చేసి నాలుగోసారి ముఖ్యమంత్రి అయి అసెంబ్లీలో అడుగుపెట్టిన మా నాయకునికి మరొక్కమారు హృదయ పూర్వకంగా శుభాకాంక్షలు అని తెలియజేశారు.



# శివాలయంలో ఉత్సవ సేవ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేప ట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహిం చారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహెూమం నిర్వహించారు. పాత గుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన. సోమవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం. 66,21,151. యాదాద్రి శ్రీ లక్ష్మినరసింహ స్వామి వారిని దర్శించుకున్న మహబూబాబాద్ ఎంపీ పొరిక బలరాం నాయక్ వీరికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేసి అక్షింతలు అందజేయగా ఈవో భాస్కరరావు లడ్డు ప్రసారం అందజేశారు.

# బొడ్రాయి పండుగ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మోటకొండూర్ మండల కేంద్రంలో మోటకొండూర్ గ్రామంలో జరిగిన బొడ్రాయి పండుగ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, గుంటకండ్ల జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, డా.గాదరి కిశోర్ కుమార్, బూడిద బిక్షమయ్య గౌడ్, పైళ్ల శేఖర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, మాజీ కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్, టీఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన మాజీ కో ఆప్షన్ సభ్యులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన యాట సైదులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మునుగోడు గ్రామ పంచాయతీ మాజీ కోఆప్షన్ సభ్యులు పాలకూరి నరసింహ గౌడ్ సోమవారం యాట సైదులు నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతినీ తెలిపి,మనోధైర్యం చెప్పి తన వంతు సహాయంగా కుటుంబ సభ్యులకు రూ.5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట ఐతగోని విజయ్, యట యాదయ్య, యట రామస్వామి, ఉప్పరబోనా శివ, పిట్టల సురేందేర్, మునూరు సాయి, యట గణేష్, కార్తీక్‌లు ఉన్నారు.

### ఎమ్మెల్యే ఆదేశాలతో నేత బజార్ పేరుతో

# కబ్జా చేసిన భూమిని స్వాదినపరుచుకున్న తహసిల్దార్

## - ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవు : తహసిల్దార్ ఏం.నరేందర్

## - హర్షం వ్యక్తం చేసిన చేనేత సహకార సంఘం నేతలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని చండూరు రోడ్డుకు సర్వేనెంబర్ 78 లో చేనేత సహకార సంఘం నిర్మాణం కోసం గత ప్రభుత్వంలో జిల్లా కలెక్టర్ చండూరు రోడ్డుకు 20 గుంటల భూమిని చేనేత సహకార సంఘం సొసైటీ పేరు మీద రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు అధ్యక్ష, కార్యదర్శిలకి ఉత్తర్వులు జారీ చేశారు. అట్టి ఉత్తర్వుల మేరకు గత తహసిల్దార్ చండూరు రోడ్ కు సర్వే నెంబర్ 78 లో 20 గుంటల భూమికి కొలతలు వేసి హద్దురాలు నిర్ణయించి అధ్యక్ష కార్యదర్శులకు ఉత్తర్వులు జారీ చేశారు.కానీ కొంత మంది పాలక వర్గం సభ్యులు చేనేత సహకార సంఘానికి తెలియకుండా నేత బజార్ పేరుతో 2 గుంటల భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకొన్నారని గ్రామ పంచాయతీ లో తమ పేర్ల మీద అక్రమంగా నమోదు చేసుకున్నారని ఇటీవల ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే అట్టి భూమిని స్వాధీనం చేసుకోవాలని తహసిల్దార్ ను ఫోన్లో ఆదేశించారు.ఎంఎల్ఏ ఆదేశాలతో సోమవారం తహసిల్దార్ ఏం నరేందర్ ,ఆర్ఐ నాగరాజు సర్వేర్ జ్యోతిలతో క్షేత్ర పరిశీలన చేసి నేత బజారు పేరుతో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లుగా గుర్తించి అట్టి భూమిని స్వాధీనపరిచుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా ప్రభుత్వ భూములను కబ్జా చేసి అక్రమమించుకున్నట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తదుపరి చర్యల నిమిత్తం చండూరు ఆర్డీవోకు, ఎంఎల్ఏ కు నివేదిక సమర్పిస్తామని తెలిపారు.అనంతరం చేనేత సంఘానికి ఇచ్చిన 20 గుంటలకు భూమికి హద్దురాలను నిర్ణయించినారు.అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్న భూమిని స్వాధీనపరిచుకునందుకు తహసిల్దార్‌కు, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి చేనేత సహకార సంఘం నేతలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మేజర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ మీర్యాల వెంకటేశ్వర్లు, సింగం గిరి, సింగం కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆగని చెరువు మట్టి దోపిడి

మిర్యాలగూడ రూరల్ మేజర్ న్యూస్ః స్థానిక మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ అంబడిపల్లి చెరువులో గత రెండు నెలలుగా జెసిబిలు లారీలు ట్రాక్టర్లు విచ్చలవిడిగా మట్టిని నిబంధనలకు విరుద్ధంగా తవ్వుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కమర్షియల్‌గా అమ్ముకుంటూ తమకు న చ్చినట్లు వ్యాపారం చేసుకుంటున్నారు. స్థానికులు రైతులు వారికి మట్టికావాలి అంటే రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ఇచ్చే దానికంటే అధికంగా చెప్పుకుంటూ అమ్ముతున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే మీ ఇష్టం వచ్చినచోట చెప్పుకో అని బెదిరిస్తున్నట్లు వాపోయారు. ఈ విషయం పై డిఈ వెంకటరమణని వివరణ కోరగా తమ దృష్టికి రాలేదని ఎలాంటి జెసిపి త్రవ్వకాలు లారీలు టిప్పర్లు నడవట్లేదని వివరణ ఇచ్చారు. సూర్య దృష్టికి వచ్చిన వివరణ ఏమనగా ఆ మట్టి మొత్తం ఇటుక బట్టీలకు, వెంచర్లకు రవాణా చేయడం జరిగినది.



# ఘనంగా బక్రీద్ వేడుకలు




పాలకవీడు, మేజర్‌న్యూస్ : మండలంలోని జాన్ పహాడ్ గ్రామంలో ఉన్న ఈద్గా వద్ద మండల స్థాయిలో కొన్ని గ్రామల నుండి పెద్ద ఎత్తున ముస్లింలు వచ్చి ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. జాన్ పహాడ్ మస్జిద్ మౌలానా ఇదిహేతుల్లా మాట్లాడుతూ బక్రీద్ పండుగ అంటే అల్లాహ్ ఆదేశం ప్రకారం ఇబ్రహీ తన కుమారుడైప ఇస్మాయిల్ని బలి ఇవ్వడానికి తీసుకవెళ్లే సాంప్రదాయాన్ని స్మరిస్తూ ప్రపంచంలోని ముస్లింలు అందరు ఈ పండుగను జరుపుకుంటారు. ఈ పండుగ ప్రామాణికం ఖురాన్ అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యన్‌వి సుబ్బారావు మాట్లాడుతూ ఈ పండుగ సోదరభావం, ఐక్యతకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల మైనారిటీ అధ్యక్షులు ఖాసం, అమీర్ సాబ్, బాలసైదా సదర్ పీర్ సయాబ్, వైస్ సదర్ సైదులు, మోజన్ బాల సైదా గన్నే సూదా షేక్ సైదులు షేక్ ఫరీఫ్ ఫేక్ సైనావలి, తదితరులు పాల్గొన్నారు.

**భూదాన్‌పోచంపల్లి :** భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని స్థానిక ఈద్గా వద్ద



సోమవారం ముస్లింలు ఈద్–ఉల్–ఆదా (బక్రీద్ పండుగ)ను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మదీనా మసీద్ ఇమామ్ ముఫ్తి అబ్దుల్ సమద్ బక్రీద్ పండుగ యొక్క ప్రాముఖ్యతను వినిపించారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకొని సమాజంలో నిరుపేదలకు ఆర్థికంగా తోడ్పాటు అందించాలని కోరారు. అనంతరం ఒకరి ఒకరు ఆ లింగం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అలాగే మేకలను ఖుర్బానీ (బలి దానం) చేశారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ ఇబ్రహీం అలీ, ఉపాధ్యక్షులు మహమ్మద్ అలీ షరీఫ్, మహమ్మద్ ఆరిఫుల్లా, సయ్యద్ సాదిక్, సయ్యద్ అజ్జు, మొహమ్మద్ జహంగీర్, సయ్యద్ ఎజాస్, రసూల్, ఉమర్, సయ్యద్ అబ్బాస్, నదిమ్, అబ్దుల్ రహీం, అజీజ్, హైమద్, అన్వర్, వహీద్, ఫర్హాద్, జమీల్, జహంగీర్, జానీ, ఇక్బాల్, గాలిబ్ సాబ్, సలీం, కమల్, బాబా, అఫ్జల్ పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరి గుట్ట పట్టణ, మండల



వ్యాప్తంగా సోమవారం బక్రీద్ పర్వదిన వేడుకలను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. స్థానిక ఈద్గా వద్ద ముస్లింలతో ప్రభుత్వ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. త్యాగానికి ప్రతీక బక్రీద్, మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నాయకులు గుండ్లపల్లి భరత్ గౌడ్, పెలిమెల్లి శ్రీధర్ గౌడ్,సయ్యద్ బాబా, సయ్యద్ సలీం, బరిగె రామచందర్, యాకూబ్, నజీర్, హాతిఫ్ తదితరులు పాల్గొన్నారు.

**చింతపల్లి :** చింతపల్లి మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు.బక్రీద్ పర్వదినం పురస్కరించుకొని చింతపల్లి మండలంలోని వివిధ గ్రామాలలోని ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే బాలునాయక్ శుభాకాంక్షలు తెలిపారు.కుర్మేడు గ్రామ ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులను కలిసి బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అదేవిధంగా చింతపల్లి, నర్సర్ల పెల్లి గ్రామాలలో ఈద్గాల వద్దకు వెళ్లి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం,



కుర్మేడ్ మాజీ సర్పంచ్ రాటకొండ. రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, షఫీ బాబా, ఎండి జహంగీర్, ఎండి ఖాదర్, లాల్ మహమ్మద్, నజీర్, ఎండి ఇబ్రహీం ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. గోడకొండ్ల గ్రామంలోని రిజర్వాయర్ ఎదురుగా ఉన్న ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్, జడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు చింతపల్లి మండల ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

**నూతనకల్ :** మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని



ముస్లిం సహోదరులు బక్రీద్ పండుగను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం సహోదరులు మండల కేంద్రంలోని మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అనంతరం ఒకరికి ఒకరు ఆ లింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మత పెద్దలు పండుగ గొప్పదనాన్ని, విశిష్టతను తెలియజేశారు. బక్రీదు పండుగ త్యాగాల పండుగకు ప్రతీక అని, తోటి వారి పట్ల దాన, త్యాగ గుణాలను ఎలా కలిగిఉండాలి అని తెలియచేయడానికి నిదర్శనమే ఈ పండుగ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత గురువులు మౌలానా ముఫ్తి, మొహమ్మద్ అబ్దుల్ ఖలీల్, మౌలానా ఆబిద్,మత పెద్దలు అబ్దుల్ హై, మొహమ్మద్ జాన్, కమిటీ అధ్యక్షులు జహంగీర్, కార్యదర్శి షకీల్, కమిటీ మెంబర్స్ ఆసిఫ్, ఖలీల్, ఘఫార్, ఆయా గ్రామాల నుంచి వచ్చిన సుమారు 1200 మంది ముస్లిం సహోదరులు పాల్గొన్నారు.

**దేవరకొండ :** పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో ఉన్న సయ్యద్ అజ్మతుల్లా (పాషా



భాయ్) స్వగృహంకి వెళ్లి బక్రీద్ సందర్భంగా బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులు దేశంలో ప్రపంచంలో ఇస్లాం సభ్యులందరూ ఈ జరపుకుంటున్నారు. కులాలకు మతాలకు అతీతంగా మతసామరస్యంలో మహ్మద్ ప్రవ క్త బోధనలకు అనుగుణంగా ప్రపంచ శాంతి అన్ని మతాల సారంశం ఒకటే అని చెప్పిన విధంగా ప్రజలందరూ సుఖశాతులకు ఉండాలని కోరారు. వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్, జాతీయ అవార్డు గ్రహీతలు చొల్లేటి భాస్కరాచారి, రాసమల్ల నాగయ్య ముదిరాజ్, కూరెళ్ల కృష్ణచారి, రిపోర్టర్ పులిజాల గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

**కోదాడ :** నియోజకవర్గంలోని ఇస్లాం మతస్తులు భక్తి శ్రద్ధలతో బక్రీద్ వేడుకలు నిర్వహించారు. సాలార్జంగ్ పేట ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఇస్లాం మత పెద్దలు సందేశం ఇచ్చారు. పలు పార్టీల నాయకులు ఇస్లాం మతస్తులకు ఈద్ శుభాకాంక్షలు తెలిపారు. కౌన్సిలర్ షేక్ మదార్ సాహెబ్, మత పెద్దలు మౌలానా, మహ్మద్ అహ్మద్ నద్వి, బాజాన్, ఖాజా మొయినుద్దీన్, బాగ్దాద్, బాబా, అలీభాయ్, ముస్తఫా, మజహర్, సయ్యద్ బాబా, లైబ్రరీ చైర్మన్ రహీం పాల్గొన్నారు.



**మోత్కూర్ :** మోత్కూర్ మున్సిపల్ కేంద్రంతో పాటు మండలంలోని వివిధ



గ్రామాలలో సోమవారం బక్రీద్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మసీదు, ఈద్గాల యందు ప్రత్యేక నమాజు నిర్వహించారు. త్యాగనిరతికి, ధరమ్మబద్దతకు, దాతృత్వానికి బక్రీదు ప్రతీకగా నిలుస్తుందని సీపిఎం మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు అన్నారు. మండలంలోని పాలడుగు గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ముస్లిం కుటుంబాలను కలిసి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పిట్టల చంద్రయ్య, చింతకింది సోమరాజు, హబీబ్, లతీఫ్, అలీమ్ పాల్గొన్నారు.

**కోదాడ :** కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం నాయకుడు షేక్ రఫీ ఆధ్వర్యంలో




బక్రీద్ వేడుకలు నిర్వహించారు. చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి పంచిపెట్టారు. వంగవీటి రామారావు, కందుల కోటేశ్వరరావు, బాగ్దాద్, బాజాన్, గులాం ఎస్దాని, ఫయాజ్ అలీ, బాబా, షమ్మి పాల్గొన్నారు.

**రాజపేట :** త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పర్వదినాన్ని రాజపేట మండలంలోని ముస్లీంలు సోమవారం అత్యంత భక్తి శ్రద్దలతో సాంప్రదాయ బద్దంగా ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం నుండి కోలాహలం నెలకొన్నది. కొత్తబట్టలు ధరించి ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్దనలు చేసారు.అనంతరం పండుగ శూభాకాంక్షలు తెల్పుకున్నారు. పేదలకు నగదు,వస్త్రదానం చేసారు.ఈ సందర్బంగా రాజపేట ఎస్ఐ సుధాకర్ రెడ్డి, కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, ముస్లీం సోదరులకు బక్రీద్ శూభాకాంక్షలు తెల్పారు.

### మాజీ మంత్రి రామిరెడ్డి దామోదర్ రెడ్డికి


# ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలి

### కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వెన్న మధుకర్ రెడ్డి



చివ్వెంల, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డికి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వెన్న మధుకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అదిష్టానంను డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ డిసెంబ ర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సూర్యాపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా స్వల్ప ఓట్ల తేడాతో దామోదర్ రెడ్డి ఓడిపోయారని, సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవ ర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తున్నారనాన్రు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లోను, ఎంపీ ఎన్నికల్లోను అహర్నిశలు కృషిచేశారన్నారు. ఆపదలో ఉన్న కార్యకర్తలకు ఆదుకుంటూ తనకు ఉన్న ఆస్తులను సైతం అమ్మి పార్టీ కొరకు ఖర్చు పెట్టిన వ్యక్తి దామోదర్ రెడ్డి అన్నారు. 5 సార్లు ఎమ్మెల్యేగా 3 సార్లు మంత్రిగా పనిచేసిన డబ్బులు సంపాదించుకోలేదని, పార్టీ అభ్యున్నతికి పాటుపడిన దామోదర్ రెడ్డికి ప్రజాప్రతినిధిగా మంచి అవకాశం కల్పించాలని కోరారు.

# 'ఒక రాగం పలికింది'



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ : సంప్రదాయ సంగీత యోగ సమ్మేళనం 'ఒక రాగం పలికింది' వ్యాససంపుటిని పుస్తకంగా తీసుకువచ్చారు రచయిత్రి,వైణికురాలు డి.పంకజ మల్లిక్.పంకజామల్లిక్ తెలుగు విశ్వవిద్యాలయంలో ఎంఎ వీణ పీజీ కోర్సు చేసారు. సంగీత సాహిత్య లోతులను వెలికితీసి,యోగాభ్యాసాన్ని జోడించి ఈ రచన చేసారు. ఈ రెంటి మేలుకలయికే ముక్తిమార్గమనే మూలసూత్రంగా ఈ రచన సాగింది. మానవునికి ఇది ఆరోగ్యపరంగా, అటు ఆధ్యాత్మిక పరంగా అభివృద్ధి కలుగుతుందని విశ్లేషణాత్మకంగా రచయిత్రి వివరించడం బావుంది.రుగ్వేదంలో భగవద్దత్త వీణ మానవశరీరంకు దారువీణకు పోలికలున్నట్లు చెప్పబడిందని బి.ఆనందలక్ష్మి (రాంకోఠి ప్రభుత్వ సంగీత నృత్యకళాశాల)పేర్కొన్నారు. ఒకరాగం, కొంత యోగం, మరికొంత ప్రాపంచిక విషయాలు జోడించి 24రాగాలను ఒక మాలగా మలిచారు పంకజామల్లిక్. ఈదరనాగరాజు, బి.ఆనంద రాజ్యలక్ష్మి వద్ద వీణలో పంకజామల్లిక్ ప్రావీణ్యం సాధించారు. ఎన్నో కచేరీల్లో పాల్గొన్నారు.సంప్రదాయ సంగీతం, యోగశాస్త్రంతోగల అవినాభావ సంబంధాన్ని వివరిస్తూ సంగీసత రసికులకు సంగీత విద్యను అభ్యసించడానికి ఉపయోగంగా ఉండేలా ఈ పుస్తకాన్ని పంకజామల్లిక్ వెలువరించారు.బహుళ ప్రచారంలోని ఉన్న 24రాగాలను తీసుకుని ఆయా రాగలక్షణాలను వివరిస్తూ ఆయా రాగాలో వచ్చిన ప్రఖ్యాత కృతులు,కీర్తనలు, సినీగేయాల వివరణలతో పాటు యోగశాస్త్ర సంబంధ వివరాలను ఇస్తూ ఈ రచన విలువైనసమాచారాన్ని మనకు అందిస్తుంది.సంగీతం,సాహిత్యం పంకజామల్లిక్‌కు రెండు కళ్ళు!యోగశాస్త్రాన్ని, సంగీత శాస్త్రాన్ని సంధానపరచడంలో పంకజామల్లిక్ విజయం సాధించారు. పీఎంవీ కేశవరావు అష్టాంగయోగ సాధనగురువు వద్ద కొంతకాలం రచయిత్రి యోగసాధన చేయడం విశేషం.ఎంతో పరిశోధనతోనే ఇలాంటి గ్రంథం తయారవుతుందనేది సత్యం.ఆయారాగాలలో ఆలపించబడిన లలిత సినీగీతాలను ఉదహరించడం విశేషంగా చెప్పవచ్చు.ఏ రాగాన్ని ఏ సమయంలో ఆలపించాలి అనే వివరణలతో పాటు సంగీతంతో దేహ రుగ్మతలను నయం చేయవచ్చని రచయిత్రి పేర్కొనడం గొప్ప విషయం.కర్ణాటక సంగీత సంస్కృతికి నవ్యబహుకృతి.ఇది ఒక వినూత్నమైన ప్రత్యేక రచన.సంగీత ప్రియులకు, యోగసాధకులకు, ఆరోగ్యాభిలాషులకు ఏకకాలంలో ఉపయగకరంగా ఉండేలా ఈ గ్రంథ రచన సాగిందని రచయిత్రి ముందుమాటలో చెప్పుకున్నారు. ఇది అక్షర సత్యం!యోగాబామ్మ పిఎన్సూర్యకుమారి స్ఫూర్తిని కూడా కలుపుకుని రచయిత్రి రచన సాగింది.

# పద్య నాటకాలు మన ప్రాచీన కళలు



ముషీరాబాద్/రవీంద్ర భారతి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర అభివృఎద్ధి సంస్థ లిమిటెడ్ వారి సౌజన్యంతో కూకట్ పల్లి రామాలయం దగ్గర భారత్ వికాస్ పరిషత్ ట్రస్ట్ వేదిక నందు ఆదివారం సాయంత్రం శ్రీ క్రిష్ణరాయబారం పద్య నాటకం నిర్వహించారు. ఈ కార్యక్రమము యొక్క నిర్వాహకులు తోట సత్యనారాయణ , శ్యామ్, పట్టేల మురళీధర్, కోడిదల శివకుమార్ ముఖ్యఅతిథిగా శ్రీ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ని ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ పద్య నాటకాలు మరియు నాటికలు పురాతన కళలని వీక్షించుతున్న సమయంలో తన చిన్ననాటి రోజులు గుర్తుకొచ్చాయని, ఇటువంటి నాటకంలు మరియు నాటికలు అంటే చాలా ఇష్టమని, ఎల్లప్పుడూ కళాకారులను ప్రోత్సహిస్తానని , అదేవిధంగా కళాకారులను ప్రజలందరు ,కేంద్ర మరియు ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థికంగా ఆదుకొని ప్రోత్సహించాలని అన్నారు . అనంతరం కళాకారులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్ ,కలిగినిడి ప్రసాద్ , వాసుదేవరావు ,అడబాల షణ్ముఖ, మోహన్ , రాచకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో హిందూ వ్యతిరేక పాలన : విహెచ్‌పి

సోమాజిగూడ/మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో హిందూ వ్యతిరేక పాలన కొనసాగుతోందని విశ్వహిందూ పరిషత్ ఆరోపించింది. బక్రీద్ సందర్భంగా వేల సంఖ్యలో గోమాతలను వధిస్తున్నా పోలీసులు, అధికార యంత్రాంగం ఏ మాత్రం పట్టించుకోవడంలేదని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి, బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు విమర్శించారు. మూడు రోజులు గడుస్తున్నప్పటికీ మెదక్ పట్టణంలో హిందువులపై కత్తిపోట్లకు, దాడులకు పాల్పడిన వారిని అరెస్టు చేయకపోవడం దుర్మార్గమన్నారు. ఇదే విషయంలో ఏకపక్షంగా హిందువులను మాత్రమే రిమాండ్ చేయగా.. జడ్జి సైతం ఒకే వర్గాన్ని ఏ విధంగా రిమాండ్ చేస్తారని, అవతలి వర్గాన్ని కూడా రిమాండ్ చేయాలని సూచించినా పోలీసుల తీరు మారడం లేదన్నారు. దాడులకు పాల్పడిన వారిని అరెస్టు చేయడంలో ఐజి రంగనాథ్, మెదక్ ఎస్పీ బాలస్వామి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం తగదని హెచ్చరించారు. ముస్లింలను రిమాండ్ చేయకపోయినా, చేసినట్టు అబద్ధాలు చెబుతున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. భాగ్యనగర్ లోని మలక్ పేట దగ్గర గోవులను కాపాడిన యువతుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ.. కలయాపన చేస్తున్నారని పేర్కొన్నారు. యువతలను నానా బూతులు తిట్టి, చంపేస్తామని బెదిరించి, వాహనాలను పైకి తీసుకొచ్చిన వారిపై కూడా కేసు నమోదు చేయకపోవడం దుర్మార్గమన్నారు. పట్టుకున్న ఎద్దులు, వాహనాలు ఎక్కడున్నాయో ఇప్పటికీ చెప్పకపోవడం హిందూ వ్యతిరేక చర్య కాదా అని ప్రశ్నించారు. ఈ విషయంలో డిసిపి , ఇతర అధికారులతో మాట్లాడినా.. కాలయాపన తప్ప ఫలితం లేదని ఆరోపించారు. సాక్షాలను తారు మారు చేసేందుకు మలక్ పేట పోలీసులు తీవ్రంగా శ్రమిస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వేలాది సంఖ్యలో గోవులు బక్రీద్ రోజు బలయ్యాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నిరంతరం గోరక్షణ కోసం ప్రయత్నించిన బజరంగ్ దళ్, విశ్వ హిందూ పరిషత్ కార్యకర్తలు అనేకమంది దాడులకు, కత్తిపోట్లకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి బాధితులకు న్యాయం చేయాలని.. తప్పు చేసిన వారిని శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృఎతం చేస్తామని సోమవారం ఓ ప్రకటనలో హెచ్చరించారు.

# వనస్థలిపురం మల్లికార్జున ఆలయంలో మొక్కలు నాటిన ఆధ్యాత్మిక వేత్తలు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃసోమవారం తొలి ఏకాదశిని పురస్కరించుకొని వనస్థలిపురంలోని శ్రీ భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామి దేవాలంయలో ఆలయ కమిటి సభ్యులతో కలిసి పలువురు ఆధ్యాత్మిక వేత్తలు మొక్కలు నాటారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ మూడవ సారి ప్రధాని అయిన సందర్భాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టినట్లు ఆలయ కమిటి చైర్మన్ మఠం శాంత్‌కుమార్ తెలిపారు. ఈ మొక్కలు నాటే కార్యక్రమానికి విశ్వ హిందూ పరిషత్ నాయకులు రావినూతుల శశిధర్, ఎల్లమ్మ టెంపుల్ చైర్మన్ వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మహంకాళి టెంపుల్ చైర్మన్ అంజన్‌కుమార్‌లు ముఖ్య అతిధులుగా హాజరై తొలి ఏకాదశి కావడం, నరేంద్రమోడీ మూడవ సారి ముఖ్యమంత్రి కావడం పట్ల హర్షిస్తు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. భావితరాల భవిష్యత్ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మఠం శాంత్‌కుమార్, గాండ్ల సీనయ్య, బొమ్మి నరేందర్, సత్యమూర్తి, సురేష్, వీరేశలింగం, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలలో చిన్నారులతో రామన్ గౌడ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు హిమాయత్ నగర్ టీటీడీలో వైభవంగా నిర్వహించారు. చివరి రోజు సోమవారం జరిగిన ఉత్సవాలలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్ చిన్నారులతో కలిసి భక్తులలో ఉత్సాహాన్ని నింపారు. కమిటీ సభ్యులు మరియు నిర్వాహకులు భీశ్వ రవీందర్ , ఆలయ ఉపాధ్యక్షులు త్రినాథ్ ల సారథ్యంలో భక్తులకు జరిగిన ఏర్పాట్లు అమోఘమని కొనియాడారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ మరియు ఇతర మున్సిపల్ సిబ్బందిని సత్కరించారు.

# బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : హిందూ ముస్లిం పండగ ఏదైనా భారతదేశంలో మతసామరస్యానికి గొప్ప ప్రతీకలని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు బక్రీద్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని కూకట్ పల్లి ముస్లిం సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా మూసాపేట్ కు చెందిన కాంగ్రెస్ నాయకుడు మోయిజ్ ఏర్పాటుచేసిన విందుకు కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్, సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, మోహన్ రెడ్డి, ప్రవీణ్ ,అరవింద్ రెడ్డి, ఫణి కుమార్ లతో కలిసి హాజరయ్యారు.

# భూగర్భ డ్రైనేజీ పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలి : కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని మొగులమ్మ కాలనీలోని నిర్మాణ దశలో ఉన్న డ్రైనేజ్ లైన్ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో నిర్మాణంలో ఉన్న భూగర్భ డ్రైనేజీ ని నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేస్తామని అన్నారు. కాలనీ లో కొంతమేర పెండింగ్ ఉన్న డ్రైనేజ్ లైన్ లను త్వరలో పనులు మొదలుపెట్టి పూర్తి చేస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భాస్కర్, వాసుదేవరావు, శ్యాముల్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని మొగులమ్మ కాలనీ లోని యునైటెడ్ ఫెలోషిప్ చర్చ్ వారు నిర్వహిస్తున్న ప్రార్థనలు, స్తుతి ఆరాధనలు, వాక్యపరిచర్య కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా డివిజన్ పరిధిలోని పాస్టర్స్ అందరూ కలిసి కార్పొరేటర్ సమక్షంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, వాసుదేవరావు, పాస్టర్స్ శ్యాముల్, శ్యామ్ జాషువా, సత్యరాజు, స్టీవెన్, కోకిల శ్యాముల్, ప్రసాద్, విష్ణు కుమార్, నరసింహ, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞానం లేనిది ముక్తి లభించదు

## భగవద్గీతకు భాష్యం వ్రాసిన 320 మందికి పైగా స్వామీజీలు

## శ్రీకృష్ణుడి నిజ భావాన్ని తెలిపే త్రైత సిద్ధాంత భగవద్గీత



కోదాడ, మేజర్ న్యూస్ : ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక కోదాడ శాఖ ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ పట్టణంలో జకాత్ (దేవుడి సేవ) నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందూ జ్ఞాన వేదిక కోదాడ శాఖ సభ్యులు మాట్లాడుతూ అక్షర జ్ఞానం తెలుసుకోకుండా ముక్తి (మోక్షం) లభించదన్నారు. అక్షర జ్ఞానం అంటే ప్రపంచ చదువులైన టెన్త్, ఇంటర్, డిగ్రీ విద్యార్హతగా అర్థం చేసుకోకూడదన్నారు. దైవ గ్రంథాలైన భగవద్గీత, బైబిల్, ఖుర్‌ఆన్ గ్రంథాల ప్రకారం అక్షర జ్ఞానం అంటే శరీరాన్ని కర్మానుసారం నడుపుతున్న అక్షరుడి (ఆత్మ) గురించి తెలుసుకోకుండా మోక్షం (జన్మరాహిత్యం) లభించదని అర్ధం చేసుకోవాలి. మనలో చాలా మంది వారి మతానికి సంబంధించిన భగవద్గీదత, బైబిల్, ఖుర్‌ఆన్ గ్రంథాలు చదివినప్పటికీ ఆత్మ (దేవుడి) గురించి మూడు మతాల వారికి సరైన అవగాహన కలుగలేదన్నారు. ఎందుకుంటే వారిలో అంతర్గతంగా స్వమతాభిమానంతో పాటు ఎంతో కొంత పరమత ద్వేషం ఉండడం వలన అక్షర (ఆత్మ) జ్ఞానం అర్థం కాలేదన్నారు. భగవద్గీత, బైబిల్, ఖుర్‌ఆన్ గ్రంథాలను మత గ్రంథాలుగా కాకుండా దైవ గ్రంథాలుగా భావించాలని శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు స్పష్టం చేశారు. ఆ విషయాన్ని మనం పరిగణలోకి తీసుకోకుండా భగవద్గీత, బైబిల్, ఖుర్‌ఆన్ గ్రంథాలను మత గ్రంథాలుగా భావించి, మన మతానికి సంబంధించిన గ్రంథం మాత్రమే చదవడం, మిగతా గ్రంథాలు చదవకపోవడం వల్ల దేవుడి (అక్షర) జ్ఞానం అర్ధం కాదన్నారు. ఒకే సృష్టి ఒకే దేవుడు ఉండగా మత మాయలో ఉన్న మనం మా దేవుడు, మీ దేవుడు అని వేరుగా భావించడం వల్ల దైవజ్ఞానం అర్ధం కాదన్నారు.

***భగవద్గీతకు భాష్యం వ్రాసిన 320 మందికి పైగా స్వామీజీలు***

ఎన్నో రకాల ఆధ్యాత్మిక సంస్థలు పలు ప్రాంతీయ భాషాల్లోకి అనువాదం చేసిన భగవద్గీత గ్రంథాలు నేడు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. కురుక్షేత్ర యుద్ధ సమయంలో శ్రీకృష్ణ పరమాత్మ ద్వారా అర్జునుడికి బోధించబడిన జ్ఞానాన్ని వ్యాస మహర్షి భగవద్గీత పేరుతో సంస్కృత శ్లోకాల రూపంలో గ్రంథస్తం చేశాడు. ఆధ్యాత్మిక మార్గంలో ఉన్న స్వామీజీలు సంస్కృత శ్లోకాలకు తెలుగు భాషలో భాష్యం (వివరణ) వ్రాశారు. అదే విధంగా బైబిల్, ఖుర్‌ఆన్ గ్రంథాలు ప్రపంచవ్యాప్తంగా ఆయా మతాలకు చెందిన పెద్దల ద్వారా అనేక భాషాల్లోకి అనువదించబడ్డాయి. ఎవరు ఏ భాషలో వివరణ వ్రాసినప్పటికీ అందరూ దేవుడి భావాన్ని అందుకోలేకపోయారు. ఈ విషయాన్ని ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు తన గ్రంథాల ద్వారా బహిర్గతం చేశారు. ఎందుకంటే భగవద్గీత, బైబిల్, ఖుర్‌ఆన్ గ్రంథాలను ఆయా ప్రాంతీయ భాషల్లోకి అనువదించి వివరణ వ్రాసే పెద్దలు వాటిని దైవ గ్రంథాలుగా కాకుండా మత గ్రంథాలుగా భావించడంతో పాటు అంతర్గతంగా తమ మతాన్ని వృద్ధి చేసుకోవాలనే ఉద్దేశ్యంతో అనువాదం చేస్తుండడం వలన ఆత్మ (దేవుడి) నిజభావాన్ని అందుకోలేకపోయారన్నారు. ఎందుకంటే గ్రంథాన్ని వ్రాసేవారు తాము జన్మించిన మతంపై అభిమానం కలిగిఉండడం, అంతరంగంలో ఇతర మతాలపై ఎంతో కొంత ద్వేషం కలిగి ఉండడం ముఖ్య కారణం అన్నారు. వారు మతం కాన్సెప్ట్‌తో అనువాదం చేసిన గ్రంథాన్ని ఎవరు చదివినా చదివాం అనే తృప్తి తప్ప దేవుడి జ్ఞానం అర్ధం కాదన్నారు. బాల్యం నుంచే ఆధ్యాత్మిక జ్ఞానంపై పూర్తి పట్టున్న ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు భగవద్గీత, బైబిల్, ఖుర్‌ఆన్ గ్రంథాలను మత గ్రంథాలు అని భావించకుండా దైవ గ్రంథాలు అని బోధించారన్నారు. ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు హిందువుల కుటుంబంలో జన్మించినప్పటికీ స్వమతాభిమానం, పరమత ద్వేషం ఏమాత్రం లేదన్నారు. కలుషితం లేకుండా స్వచ్ఛమైన దేవుడి జ్ఞానాన్ని ప్రజలకు తెలియజేయడమే దేవుడి సేవగా భావించి గ్రంథాలకు భాష్యం (వివరణ) వ్రాసి సృష్టిలో అత్యంత రహస్యమైన ఆత్మ (దేవుడి) జ్ఞానాన్ని శతాధిక గ్రంథాల రూపంలో ఆచార్య ప్రబోధానంద యోగీశ్వ రులు బహిర్గతం చేశాడన్నారు. వ్యాసుడి సమయంలో భగవద్గీత పేరుతో శ్రీకృష్ణుడు చెప్పిన రహస్యమైన జ్ఞానాన్ని గ్రంథరూపం చేసినప్పటికీ తర్వాతి కాలంలో కొంత మంది తమ స్వార్ధపూరిత ప్రయోజనాల కోసం కల్పిత శ్లోకాలు చేర్చారని, వాటి గుట్టును ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు బహిర్గతం చేశారన్నారు.

***త్రైత సిద్ధాంత గ్రంథాల ఇంటింటి ప్రచారం***

ఆత్మ (దేవుడి) జ్ఞానం తెలిపే త్రైత సిద్ధాంత భగవద్గీత, బైబిల్, ఖుర్‌ఆన్ తదితర గ్రంథాలను ప్రతి ఒక్కరూ కుల, మత బేధాలు లేకుండా చదవాలని విజ్ఞప్తి చేశారు. ఇంటింటికి తిరిగి గ్రంథాలు పరిచయం చేశారు. ప్రచారంలో ప్రబోధ సేవా సమితి కోదాడ శాఖ అధ్యక్షుడు పోటు వెంకటేశ్వర్లు, జాస్తి శివరామకృష్ణ, మంజుల, ముత్తవరపు శైలజ, అశోక్, వంగాల మహేష్, చల్లా నర్సింహారావు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలపై టాక్స్ కట్టిస్తారా ? కూలుస్తారా

## అంజనీ లేబర్ కాలనీకి నోటీసులు

## నోటీసులపై స్పందించని అంజని సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం

## గ్రామ పంచాయతీ రికార్డులు సైతం తారుమారు

## అధికారులను సైతం ఫ్యాక్టరీ బెదిరిస్తున్నట్లు చింతలపాలెంలో గుసగుసలు

## చింతలపాలెంలో ఏం జరుగుతుంది?

చింతలపాలెం, మేజర్‌న్యూస్ ః అంజనీ సిమెంట్ ఫ్యాక్టరీ గ్రామపంచాయతీ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మించినటువంటి సీతా మెమోరియల్ స్కూల్ బ్లాక్‌బి బిల్డింగ్ లేబర్‌కాలనీ పది సంవత్సరాల నుండి మెయింటెన్ నిర్వహించుకుంటూ వస్తున్న గ్రామపంచాయతీకి కట్టే టాక్స్ జీరో అదే చింతలపాలెంలో ఒక చిన్న ఇల్లు ఇంటి పనున్న రదీసు కావాలన్నప్పుడు మొత్తం ఎన్ని సంవత్సరాలైనా చెల్లించాల్సిందే, చింతలపాలెం ప్రజలకు ఒక రూల్, కార్పోరేట్ ఫ్యాక్టరీకి ఒక రూల్ లెక్క ఉంది. కార్పోరేట్ ఫ్యాక్టరీకి ఎన్ని నోటీసులు ఇచ్చిన ఫలితం మాత్రం శూన్యం దీనిపై పత్రికలో కథనాలు వచ్చిన అధికారులు సైతం ఫ్యాక్టరీ అక్రమ కట్టడాలను ఏం చేయలేకపోతున్నారు. వాటి నుంచి టాక్స్ కూడా వసూలు చేయలేని పరిస్థితిలో ఉన్నారు. ఇకనుండి చింతలపాలెం గ్రామ ప్రజలు ఎవరు ఫ్యాక్టరీ నుండి టాక్స్ రికవరీ వచ్చే వరకు తమ ఇండ్లకు ఇంటి పన్ను చెల్లించమని తెగేసి చెబుతున్నట్లు వినికిడి. ఇక ఈ రికవరికి బాధ్యులు ఎవరు? గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న రికార్డులు సైతం తారుమారు అయ్యే అవకాశం ఉన్నదని ఇలానే ఉంటే చింతలపాలెం గ్రామపంచాయతీకి ట్యాక్స్ అంటూ ఉండదేమే అంటూ చింతలపాలెం ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

# మహా మంచిమాట

కులం అడ్డుగోడలు - మతం నిలువు గోడలు మనిషి జీవితాన్ని ఛిద్రం చేస్తున్న సమాజం మనది. తమ కులానికి చెందని వారిని, తమ మతం కానివారిని ప్రేమించినందుకు, పెండ్లాడినందుకు సొంత బిడ్డల్ని సైతం నిర్ధాక్షిణ్యంగా నరికి చంపుతున్న దుస్థితి. ఈ నేపథ్యంలో బుధవారంనాడు సర్వోన్నత న్యాయస్థానం కుల, మతాంతర వివాహాలపై వెలువరించిన అభిప్రాయం అక్షరాలా అనుసరణీయం. ”కులాంతర, మతాంతర వివాహాలకు వ్యతిరేకం కాదు. అలాంటి వివాహాలవల్ల 'సమాజవాదం' బలపడుతుంది. హిందూ-ముస్లిమ్ వివాహాలు కూడా ఆమోదయోగ్యమే. చట్టప్రకారం ఒకరినొకరు పెండ్లాడితే సమస్య ఏముంటుంది. కులాల అంతరాలు కూడా తొలగిపోతే మంచిదే. ఉన్నత కులాలు, నిమ్న కులాలుగా చెప్పుకుంటున్నవాళ్లు పెండ్లిండ్లు చేసుకుంటే మరింత మేలు” అని జస్టిస్ అరుణ్ మిశ్రా, జస్టిస్ ఎం.ఆర్.షాలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన హిందూ యువతిని ముస్లిం యువకుడు హిందూ మతంలోకి మారి పెండ్లి చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ ఆమె తండ్రి హైకోర్టును ఆశ్రయించగా, హైకోర్టు ఆ ఇద్దరూ కలిసి జీవించవచ్చునని తీర్పునిచ్చింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ అమ్మాయి తండ్రి సుప్రీం కోర్టును ఆశ్రయించగా ఈ కేసును విచారించేందుకు ధర్మాసనం అంగీకరించలేదు. ఈ కేసు విచారణ జరపబోమని స్పష్టం చేస్తూ ”ఆమె ప్రయోజనాలు కాపాడాలని తాము కోరుకుంటున్నామని, ఆ యువతిని బాగా చూసుకోవాలని, నమ్మకమైన భర్తగానేకాక గొప్ప ప్రేమికునిగా మసలుకోవాలని” కోర్టు అతనికి సూచించింది.

భారత రాజ్యాంగం, చట్టం ఏనాడూ కుల, మత వివక్షలను అంగీకరించలేదు. వ్యక్తులు ఏ మతం నుంచి ఏ మతంలోకైనా మారే స్వేచ్ఛను, అలాగే ఏ మతం, కులంవారినైనా వివాహమాడే అవకాశాన్ని కల్పించింది. ఇందుకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకునేవారిని శిక్షించేందుకు కఠిన చట్టాలు కూడా తయారు చేసింది. అయితే చట్టం కన్నా విశ్వాసం ముఖ్యమని భావించేవాళ్లు, రాజ్యాంగం కన్నా మనుధర్మం ఉత్తమమని నమ్మేవాళ్లూ మాత్రం చట్టాలను చట్టుబండలు చేసి మానవత్వాన్ని మంటగలువుతున్నారు. మత విశ్వాసం, కులహౌదా చుట్టూ అల్లబడిన మాయ (మిత్)కు లోనై, 'స్థాయి' (స్టేటస్)కు బందీలై తమ కులం కలుషితం కాకుండా, మతం మలినం కాకుండా కాపాడుకోవాలన్న 'అహం'తో ఆలోచనలు కమ్మేయగా తమవేలితో తమ కండ్లనే పొడుచుకుంటున్నారు.

మానవత్వం ఉన్న తల్లిదండ్రులు, తోబుట్టువులు ఎవరైనా తాము అల్లారుముద్దుగా కనిపెంచుకున్న తమ రక్తం పంచుకు పుట్టిన వాళ్ళు పచ్చగా పది కాలాల పాటు బతకాలనుకుంటారు. అందుకు ఎంతో శ్రమిస్తారు. అయితే వివాహం విషయంలోకి వచ్చేసరికి తమ ఆచారాలను పాటించని తమ పిల్లల ఎడల హంతకులుగా మారిపోతారు. తమ పిల్లలను వివాహమాడే వ్యక్తులకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ, వారి దాంపత్య జీవితం సాఫీగా, సుఖవంతంగా సాగిపోతుందన్న నమ్మకమున్నప్పటికీ కేవలం కులం, మతం కారణంగా వారి వివాహాన్ని అడ్డుకుంటారు, వారిని అంతమొందించే దుస్థితికైనా దిగజారుతారు. దిగజారుతున్నారు కూడా. మన దగ్గర ప్రణరు ఉదంతం నుంచి, కేరళకు చెందిన హరియా ఇప్పుడు ఈ యువతి వరకూ ఇలాంటి ఉదంతాలు మన దేశంలో వేలూ లక్షలు.

నిజానికిది ఒక భయంకరమైన మానసిక సమస్య. అంతకుమించి భావజాల సమస్య. అవును! వ్యక్తులను తమతమ కులాల, మతాల పరిధిలో బంధించేందుకు సృా ఎష్టించిన భావజాలాలు అనివార్యంగా ఆయా కుల, మతస్తుల బుర్రకెక్కి వారిని బుద్ధిహీనులుగా మార్చుతున్నాయి.

రక్త సంబంధీకులు అన్య కుల, మతస్తులను ప్రేమించి, పెండ్లాడే సమయంలో వారి కుటుంబ సభ్యులు ఇంత కిరాతకంగా ప్రవర్తించేందుకు వారి చుట్టూ ఉన్న సాటి కులస్తులు, మతస్తులు కూడా ఒక ప్రధాన కారణం. ఇంకా భూస్వామ్య భావజాలం అధికంగా ఉన్న మన దేశంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో గ్రామంపై తమ పట్టు నిలువుకునేందుకు కులపెద్దలు ఇలాంటి విషయాలలో ఆయా కుటుంబీకులపై నిర్ధాక్షిణ్యంగా, దారుణంగా ప్రవర్తిస్తారు. హర్యానా ఖాఫ్ పంచాయతీలంత భయంకరంగా భౌతిక దాడులకు పాల్పడనప్పటికీ, మానసికంగా, సామాజికంగా వారిని ఒంటరి చేసి, వెలివేస్తారు. కుల, మతాతీత వివాహాలు జరిగిన కుటుంబాలకు చెందిన యువతీ యువకులకు వివాహాలు కాకుండా వేధిస్తారు. సాటి సమాజం నుంచి ఎదురయ్యే ఈ దారుణ మానసిక, శారీరక, సామాజిక దాడిని తట్టుకోలేక తమ పిల్లలు చేసిన 'పాపానికి' ప్రక్షాళనగా పాము తన పిల్లలను తానే చంపుకుతిన్నట్టు ప్రవర్తిస్తారు.

ఈ నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం పలికిన హిత వచనాలు, చేసిన సూచనలు సాటి మనుషుల పుట్టుక కారణంగా వారిపై వివక్ష ప్రదర్శించే చెంపపెట్టులాంటివి. మూర్ఖపు కులతత్వం నిండిన తల్లిదండ్రులకు, రక్త సంబంధీకులకు కనువిప్పులాంటివి. సర్వోన్నత న్యాయస్థానం హితవచనాలను నిండుమనస్సుతో స్వీకరిద్దాం. మనమూ పాటిద్దాం. వివక్ష కానరాని ఉన్నత సమాజంవైపు అడుగులేద్దాం.

# ఒకే భాష ఎవరి కోసం..?

***”జన గణ మన అధినాయక జయహే!***
***భారత భాగ్యవిధాతా!***
***పంజాబు సింధు, గుజరాత, మరాఠా***
***ద్రావిడ, ఉత్కళ, వంగ!***
***వింధ్య, హిమాచల, యమునా గంగ***
***ఉచ్చల జలధితరంగ!”...***

అంటూ వైవిధ్య భరితమైన భారతదేశ భౌగోళిక, భాషా, సాంసృ్కతిక ముఖచిత్రాన్ని హృాద్యంగా ఆవిష్కరిస్తాడు విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్.. ఇది కోట్లాది మంది భారతీయులు గొంతుల్లో ప్రతిధ్వనించే మన జాతీయగీతం. మన జాతీయ భావనకు, నిజమైన భారతీయతకు ఓ ప్రతీక. రవీందదు చెప్పినట్టు భిన్న మతాలకు, భిన్నజాతులకు, భిన్న భాషలకు, విభిన్న సంసృ్కతులకు నిలయం ఈ నేల. భిన్నత్వంలో ఏకత్వం.. ఏకత్వంలో భిన్నత్వమే భారతీయతగా నిర్మించబడ్డ దేశం. కాబట్టే సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వకారణమని ”ప్రతిజ్ఞ” చేస్తున్నాం. కానీ నేడు ఆ భారతీయతకే ప్రమాదం ముంచుకొస్తుందా..? పాలకపార్టీ నేతల ప్రకటనలు, వారి పాలనా తీరూ చూస్తుంటే అవుననే సంకేతాలే కనిపిస్తున్నాయి. ”ఒకే దేశం.. ఒకే భాష” అంటూ బీజేపీ అధ్యక్షుడు, హౌం మంత్రి అమిత్‌షా తాజా ప్రకటన దీనిని మరింత రుజువు చేయటమే కాదు, దేశంలో ప్రకంపనలు సృాష్టిస్తున్నది.

”హిందీ దివస్” సందర్భంగా.. హిందీ జాతీయ భాషగా అమలు పరచాలనీ, అందరూ హిందీ మాట్లాడాలనీ, దేశాన్ని ఏకం చేయగలిగే భాష హిందీ ఒక్కటేననీ సెలవిచ్చారు అమిత్‌షా. ఇది రాజ్యాంగ విరుద్ధమే గాక, భారతదేశ ఔన్నత్యానికే పెను సవాలు. ఎందుకంటే.. ఈ దేశం భిన్న జాతుల, మతాల, భాషల, సంసృ్కతుల సమాహారం. అందుకే స్వాతంత్ర్యానంతరం ఈ దేశాన్ని ”భారత యూనియన్”గా ప్రకటించుకున్నాం. కానీ, ఇప్పుడా సమాఖ్య స్ఫూర్తికే విఘాతం కలిగించే విధంగా బీజేపీ వ్యవహరిస్తున్నది. ఇప్పటికే అమలులోకి తెచ్చిన ఆర్టికల్ 370 రద్దు వంటి అప్రజాస్వామిక నిర్ణయాలు మొదలుకుని ఇప్పుడు ”ఒకే దేశం ఒకే భాష” అనే అప్రజాస్వామిక ప్రతిపాదన వరకూ అన్నింటా ఇదే వ్యక్తమవుతుండటం గమనార్హం! ఈ దేశంలో 130 కోట్లమంది ప్రజలున్నారు. మెజారిటీ ప్రజలకు హిందీ మాతృా ఎభాష కాదు. దేశం మొత్తం మీద చూసినా హిందీ మాట్లాడేవారు 45శాతానికి లోపే. కాబట్టే మన రాజ్యాంగం 8వ షెడ్యూల్‌లో 22 భాషల్ని అధికార భాషలుగా గుర్తించింది. ఈ విధంగా అన్ని భాషలకూ సమాన ప్రాధాన్యతనిస్తూ మన భాషా సాంసృ్కతిక వైవిధ్యాన్ని కాపాడటానికి, భావోద్వేగపరమైన అనేక సమస్యల పరిష్కారానికీ కృాషి చేసారు మన రాజ్యాంగ నిర్మాతలు. ఈ నేపథ్యాన్ని విస్మరించి ఒక భాషను దేశం మొత్తం మీద రుద్దడమంటే అది ప్రజలపై దాడి చేయడమే. 21వ రాజ్యాంగ సవరణ 1967 ద్వారా రాష్ట్రాలకు కల్పించిన భాషాధికారాలకు చెల్లుచీటి రాయడమే. అంతే కాదు.. దేశంలో ప్రతి పౌరుడు తనకు నచ్చిన భాషను ఎంచుకునే హక్కును కల్పించే రాజ్యాంగంలోని 29వ అధికరణాన్ని కూడా ధిక్కరించడమే. ఇంతకు తెగించి కోట్లాది ప్రజల మాతృాఎభాషలను కాలరాసాక ప్రజల అభివ్యక్తికి అసలు అవకాశముంటుందా..!? ఇది ప్రజలను తాము పుట్టిన మట్టికి తమనే పరాయివాళ్లను చేయడం కదా..!? అటువంట ప్పుడు భారతదేశం నా మాతృా ఎభూమి అని, బహువిధమైన నాదేశ వారసత్వ సంపద నాకు గర్వకారణమని ఎలా చెప్పుకోగలం..!?

అందుకే అమిత్‌షా ప్రకటన పట్ల ఆందోళనలు వెల్లువెత్తుతున్నాయి. హిందీయేతర రాష్ట్రాలన్నీ విమర్శలతో విరుచుకుపడుతున్నాయి. ప్రత్యేకించి దక్షిణాది భగ్గుమంది. ఆయా రాష్ట్రాల ప్రజలూ, భాషా సాంసృ్కతిక సంస్థల నిరసనలు మిన్నంటాయి. ఆయా రాష్ట్రాల బీజేపీయేతర ముఖ్యమంత్రులందరూ స్పందించారు, ఖండించారు. కానీ తెలుగు నేలమీద ఆ స్థాయి స్పందనలు లేకపోవడం, తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులిద్దరూ నోరు మెదపకపోవడం విచారకరం.

సూర్య



శ్రీ కలియుగ హరిహర క్షేత్రంలో

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

## పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలంలోని వింజమూరు గ్రామ శివారులో శ్రీ కలియుగ హరిహర క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారిని దర్శించుకొని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు కావెటి శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు ఏ.నాగభూషణం, వైస్ ఎంపిపి యాదయ్యా గౌడ్ జిల్లా నాయకులు అంగిరేకుల గోవర్ధన్, మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ రెడ్డి,హరి నాయక్, మాజీ సర్పంచ్ ముచ్చర్ల గిరి, తక్కలపల్లి మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుండ్లపెల్లి నరసింహారెడ్డి, అశోక్ పికే.మల్లెపల్లి, మండల ప్రజా ప్రతినిధులు, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ కలియుగ హరి హర క్షేత్రంలో హెూమాలు, పూజలు, చక్రస్నానము తదితర



కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ కలియుగ హరిహర క్షేత్రం వెంకటేశ్వర స్వామి నామస్మరణతో మారి మ్రోగి పోయింది. శ్రీ కలియుగ హరిహర క్షేత్రంతో పాటు వచ్చిన భక్తులు శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. గత మూడు రోజుల నుంచి వేలాది మంది భక్తులు వచ్చి దర్శించుకున్నారు.

# అభిమాన అధికారికి ఆత్మీయ వీడ్కోలు





మర్రిగూడ, మేజర్‌న్యూస్ ః మండలంలోని తమ్మడపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న జడిగం శిరీష ఐదు సంవత్సరాలు కార్యదర్శిగా సేవలు అందించి ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళుతున్న సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు చెల్లం పాండురంగారావు ఆధ్వర్యంలో తమ్మడంపల్లి గ్రామం ఆమెకు ఆత్మీయ వీడ్కోలు పలికింది. ఒక ప్రభుత్వ అధికారి తన పని తను చేసుకుంటూ వెళ్లడం సాధరణంగా అందరూ చేసే పనే అందులో విశేషం ఏముందంటే పొరపాటే. గ్రామంలో చదువుకుంటున్న యువతలో నాలెడ్జని గుర్తించి వారికి సరైన ప్రోత్సాహకం అందించారు. గ్రామపంచాయతీ అభివృద్ధికోసం అహర్నిశలు కష్టపడే కార్మికులను గణతంత్ర దినోత్సవం సందర్భంగా వారిని సన్మానించి మండలానికి ఒక నూతన సాంప్రదాయాన్ని పరిచయం చేశారు. అప్పుడు పనిచేసిన ఎంపిడివోలు రమేష్ దీన్ దయార్, వెంకటేశ్వర్ రావులు పంచాయతీ కార్యదర్శి శిరీషను అభినందించారు. తమ్మడపల్లి గ్రామ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తూ అన్ని వర్గాలను మమేకం చేస్తూ ప్రభుత్వ పండుగలలో సైతం భాగస్వాములను చేశారు. గ్రామంలో ఇంటర్మీడియల్‌లో అత్యుత్తమ మార్కులు సాధించిన బాలికలను గ్రామపంచాతీయ కార్యాలయానికి పిలిపించి వారి తల్లిదండ్రుల ముందు శాలువాతో సన్మానించి నగదు బహుమతితో వారిని ప్రోత్సహించారు. మండలంలో కొందరు పొలిటికల్ లీడర్లు ఇబ్బందులకు గురి చేయాలని ప్రయత్నించిన ప్రతికూల పరిస్థితుల్లో సైతం మొక్కవోని దీక్షతో నిలబడి న్యాయం కోసం ఫైట్ చేసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తమ్మడపల్లి గ్రామంలో ఒక గ్రంథాలయ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తే గ్రామంలో యువత చదువుకునేది ఒక అలవాటుగా మారుతోందని ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చి కష్టపడి ఉద్యోగం సంపాదించి తనకు వచ్చే జీతంలో ఒక అనాథ బాలుడిని చదివిస్తున్నారు. సమాజంపై అత్యంత ప్రభావితులైన జాతీయ నాయకుల చరిత్రను విద్యార్థులకు పరిచయం చేశారు. ప్రభుత్వ ఉద్యోగం వచ్చాక కొందరు అక్రమ సంపాదన కోసం ఆరటపడే అధికారులు ఉన్న ఈరోజుల్లో తన జీతంలో కొంత పొరుగు వారికి సహాయపడాలనే తత్వం ఉంది కాబట్టే తమ్మడపల్లి గ్రామ ప్రజలు ఆమెను గ్రాండ్ శాలువాతో సన్మానించారు. గ్రామపంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి తమ్మడపల్లికి ప్రభుత్వ అవార్డులు తీసుకురావడంలో శిరీషది కీలకపాత్ర ఈ కార్యక్రమంలో ఎంపీపీ గండికోట రాజమణి హరికృష్ణ, మాజీ సర్పంచ్ కొట్టం మాధవి రమేష్, అయిలి లక్ష్మి నరసింహ, సేవ్ తెలంగాణ ఎడిటర్ మహేశ్వరం సతీష్, మాజీ ఉప కొట్ట మల్లేష్, సింగిల్ విండో డైరెక్టర్ మేకల గోవర్ధన్ గ్రామానికి చెందిన యూత నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకోవాలి

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి

నూతనకల్, మేజర్‌న్యూస్ : యువత స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకొని జీవితంలో అభివృద్ధి పథంలో పయనించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ప్రోప్రైటర్ నవీన్ ఏర్పాటు చేసిన భవాని బ్యాటరీ హ్యాండ్ ఎలక్ట్రికల్ వర్క్స్ దుకాణంను ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య, నాయకులు జటంగి గణేష్ యాదవ్, బంటు బద్రి, సాయి, మహేష్, మురళి, అశోక్ పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

## పాలడుగు ప్రభావతి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలైనా 6 గ్యారంటీలు వెంటనే అమలు చేయాలని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలడుగు ప్రభావతి అన్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం అయిదువ నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి అధ్యక్షతన దొడ్డి కొమరయ్య భవనంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు బస్సు గ్యాస్ వరకే పరిమితిని కాకుండా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేసి తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కోరారు. ప్రజలకు అవసరమైన విద్యా వైద్యం ఉచితంగా అందించుటకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో ప్రైమరీ హెల్త్ సెంటర్లు జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో సమగ్రంగా సర్వేలు నిర్వహించి ప్రజలు ఎదుర్కొంటున్న వైద్య సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడానికి కార్యక్రమం రూపొందించినట్లు తెలియజేశారు. సమ భావన సంఘాల మహిళలకు అందాల్సిన పావలా వడ్డీ నేటికీ ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు సమభావన సంఘాల మహిళలకు ప్రతి ఒక్కరికి ప్రభుత్వమే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. దేశంలో మహిళలపై అనేక అగైత్యాలు జరుగుతున్నాయని వృద్ధుల నుండి పసి పిల్లల వరకు అత్యాచారాలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం. చేశారు ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించి దోషులను శిక్షించాలని తెలియజేశారు. ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ సహాయ కార్యదర్శి భూతం అరుణకుమారి జనబోయిన నాగమణి పాతూరి గోవర్ధన కారంపూడి ధనలక్ష్మి జిల్లా కమిటీ సభ్యురాలు గోలి వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లిలో కిడ్స్ ప్లే స్కూల్ ప్రారంభం

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో సోమవారం సాయినగర్ కాలనీలో కిడ్స్ ప్లే స్కూల్ నూతన పాఠశాలను ముఖ్యఅతిథిగా హాజరైన కిడ్జ రీజనల్ మేనేజర్ రాజేష్ పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 700 పట్టణాలలో 2000 శాఖలతో కిడ్జ ప్లే స్కూల్ విజయవంతంగా నిర్వహించబడుతుందని ఆయన అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని మూడు నుండి ఆరు సంవత్సరాల్లోపు పిల్లలకు విజ్ఞానంతో కూడిన విద్యను అందించడంతోపాటు మనోవిజ్ఞానాన్ని పెంపొందించేందుకు ఆటలతో చదువుని చెబుతూ వినూత్న స్థాయిలో విద్యను అందిస్తూ కిడ్జ ప్లే స్కూల్ ముందుందని ఆయన తెలిపారు. హైదరాబాద్‌లో చదివించేందుకు సిద్ధపడ్డ తల్లిదండ్రులు ఈస్కూళ్లలో పిల్లలను చదివించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు విశ్వనాథ్,వంగూరి పాండు స్వాతి తదితరులు ఉన్నారు.

